తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
26 ఆగస్టు 2024
పేజీలు : 08
Follow :



# విఘ్నాలు తొలగాలి..!

## వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలి








### మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

సమస్త విఘ్నాన తొలగిపోయి, భారత ప్రధాని నరేంద్ర మోడీ వికసిక్ భారత్ సంకల్పం సిద్ధించాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ గణేష్ భావన్ లో వి హెచ్ పి, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవ కమిటీ సూచనలను ప్రతి గణేష్ మంటప నిర్వాహకులు, స్థానిక ప్రజలు పాటించాలన్నారు. అన్ని విఘ్నాలను తొలగించే వినాయకుడికి పూజలు చేస్తే శుభం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు కుల, మతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె కోరారు. గణేష్ ఉత్సవాలా నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ దేశ ప్రజల భావష్యత్తు నిర్విఘ్నంగా ఉండేలా, వికసిత్ భారత్ లక్ష్యాలను మోదీ చేకూరెలా మోడీనీ ఆ వినాయకుడు ఆశీర్వదించాలి డీకే అరుణ ఆకాంక్షించారు.

# భజరే నందగోపాల హరే..!

- జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలకు ఏర్పాట్లు
- నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి

సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 25 (జనం సాక్షి)

గోకులాష్టమి... కృష్ణుడు పుట్టిన రోజు. పిల్లలను చిన్ని కృష్ణుడి రూపంలో అలంకరించుకుని తల్లితండ్రులు మురిసిపోయే రోజు. ఉత్సాహంగా ఉట్టి కొట్టి వేడుక జరుపుకొనే రోజు జిల్లా వ్యాప్తంగా సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



### గోపాలుడు అల్లరి వాడు..అందరివాడు

గోపాలుడు అల్లరి వాడు అందరివాడు అందరిలోనూ ఉన్న వాడు. కృషితీత కృష... అంటే కష్టపడి పని చేసే వాడు, అందరినీ ఆనందింపజేసీ వాడు అని అర్థం. హృదయాంతరాల్లోని దుష్టచిం తనలను తొలగించి ప్రేమను పంచే వాడు. 'కర్మతీతి కృషః' అంటే మాటలు, పాటలతో అందరినీ ఆకర్షించే వాడు విష్ణ సహస్ర నామ స్తోత్రంలో 57వ నామంగా వచ్చే 'కృష్ణ' అంటే సచ్చదానంద స్వరూపాన్ని సూచించేది. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలో చెప్పినట్లు 'కృష్' అంటే 'దున్నుట' అని అర్థం భూమిని దున్నే నాగలి మొన నల్లగా ఉంటుంది. మానవుల్లోని అజ్ఞానం' అనే వ్యర్థాన్ని తొలగించి (దున్ని) జ్ఞానాన్ని కలుగుజేసేవాడు కాబట్టి ఆ నల్లనయ్యను కృష్ణుడు అన్నారు. 6లో..

# క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
- మండల విద్యాధికారి బస్వరాజ్

మొగుడంపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)

మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలోని ధనశ్రీ గ్రామంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి




బాస్వరాజ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు దేహదారుద్యానికి దోహదపడతాయన్నారు. 6లో..

# సామాన్య ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుకు టోల్ బాదుడు

రూ.10 నుంచి 20 అదనంగా ప్రయానికుని నుంచి వసూలు

ఆర్టీసీ బస్సుకు టోల్ చార్జీలు ఎత్తివేయాలని ప్రయాణికుల డిమాండ్ 6లో..

## అచ్చంపేటలో ఘనంగా

# తీజ్ ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట (జనం సాక్షి)

అచ్చంపేట పట్టణంలో ఆడిపాడిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గిరిజనుల సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాలను అచ్చంపేట గిరిజన భవనంలో ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గిరిజనుల పండగ తీజ్ ఉత్సవాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గిరిజన భవనంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా ఆదివారం నిర్వహించారు. 6లో...



## ఘనంగా మేడికొండ బాష జన్మదిన వేడుకలు

**మానవపాడు, ఆగస్టు 25 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ చౌరస్తాలోని కిషోర్ కార్యాలయంలోని ఆర్.కిషోర్ అన్న ఆధ్వర్యంలో ఆదివారం రచయిత మేడికొండ బాష జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి మేడికొండ బాషకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. ఆర్.కిషోర్ మాట్లాడుతూ..మేడికొండ బాష కు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ...ఇలాగే ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా వేడుకుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వెంకట్ రాములు, రవి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట (జనం సాక్షి)**

నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శనివారం విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాదుకు చేరుకున్నారు. గత పది రోజుల క్రితం చైనా వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పలు అంశాలపై అధ్యాయనం చేశారు. విదేశీ పర్యటన ముగించుకుని వస్తున్నా ఎమ్మెల్యే వంశీకృష్ణ కు గణపురం గ్రామ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ కొయ్యల శ్రీనివాసులు బొకేతో స్వాగతం పలికారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం శ్రీనివాస చారి, రఘుపతి రెడ్డి లకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



## టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో పాలమూరులో రాష్ట్ర విద్యా సమాలోచన సదస్సు

**కల్వకుర్తి ఆగస్ట్ 25(జనం సాక్షి)**

తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 27న పాలమూరు పట్టణంలోని వివి కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర విద్యా వ్యవస్థపై సమాలోచన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో సావిత్రి బాయి ఫూలే బాళికల వొకేషనల్ కళాశాలలో కరపత్రాలను విడుదల చేశారు. విద్యా విజ్ఞానానికి దారి తీయాలి, వికాసానికి పాటుపడాలి, శాస్త్రీయతన పెంపొందించాలి సబ్బండ వర్గాల ప్రజల్ని ఏకం చేసి అఖండ భారత నిర్మాణానికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డివిజన్ అద్యక్షులు యాదయ్య, కరస్పాండెంట్ రాజేందర్, రాష్ట్ర నాయకులు గోపాల్, సదానందం గౌడు, పరషురాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీసీల ఆరాధ్యుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



ఎవరి వల్ల బిసిల సామాజిక న్యాయానికి ప్రాతిపాదిక లభించిందో, ఎవరి వల్ల బిసిల రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా ప్రారంభం కావడానికి మార్గం సుగమం అయిందో, ఎవరి వల్ల దేశంలోని సగం జనాభా బతుకులు మెరుగు పరుచుకోవడానికి, రాజకీయాలను ప్రభావితం చేయడానికి ఒక ఆసరా దొరికిందో ఆయనే బిసిల ఆరాధ్యుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, నాయకులు బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సమాధి రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ బీహార్ లోని సహార్సా లో 25 ఆగస్టు1918 లో యాదవ కుటుంబంలో జన్మించిన మండల్ తన 23 వ ఏట జిల్లా కౌన్సిల్ కు ,1952లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని, 1965లో తన నియోజకవర్గంలో మైనార్టీలపై, దళితులపై పోలీసులు దాడి చేసినప్పుడు అసెంబ్లీలో తన పార్టీపై గొంతు ఎత్తుటకు ప్రయత్నిస్తే ముఖ్యమంత్రి అడ్డుకోవడంతో ఆత్మగౌరవం కోసం రాజీనామా చేసి సంయుక్త సోషలిస్టు పార్టీ లో బీపీ మండల్ చేరారని శ్రీనివాస్ సాగర్ గుర్తు చేశారు . 1979 జనవరి 1న నియమించబడిన బిపి మండల్ కమిషన్ ఒబిసి లను గుర్తించుటకు 11 ప్రమాణాల ను తీసుకుందాని, వాటిని సామాజిక, విద్య, ఆర్థిక అనే మూడు ప్రధాన శీర్షికల కింద వర్గీకరించిందన్నారు. దేశంలో 3743 కులాలకు చెందిన జనాభాలో 52 శాతం గల వారిని ఇతర వెనకబడిన తరగతులుగా గుర్తించిందని, జాతీయ స్థాయిలో బిసి సంఘాల పోరాటంవల్ల వి.పి.సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 7ఆగస్టు 1990 న మండల్ కమిషన్ సిఫార్సు ప్రకారం విద్య, ఉద్యోగాల్లో ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఇస్తున్నట్లు ప్రకటించిందన్నారు. బిపి మండల్ సిఫార్సులతో విపిసింగ్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తే, అవి నేడు ప్రభుత్వాల చర్యల వల్ల నిర్వీర్యం కాబడుతున్నాయని, బిపి మండల్ జయంతి సందర్భంగా నైనా రాజ్యాంగపరంగా మన హక్కులను గుర్తెరిగి వాటిని సాధించుకోవలసిన బాధ్యత బీసీ బిడ్డలందరిపైన ఉందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ముదిరాజ్ సంఘంనాయకుడు గంజి ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ , బిసి జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు అశన్న ముదిరాజ్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, రజక సంఘం జాతీయ దోబీ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడు బాలచందర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ సవారి సత్యం, మహబూబ్ నగర్ కో కన్వీనర్ రుద్రారం సత్యం, బీసీ సమాజ్ సభ్యులు నరసింహ, రఘు, కృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్, తిరుపతయ్య, కుర్వ మల్లేష్, గాయకుడు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఓ జయశ్రీని సన్మానించిన రైతులు

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 25 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ ఏఈఓ జయశ్రీ ఇటీవల సాధారణ బదిలీలో పెబ్బేరు మండలానికి బదిలీ అయిన ఆమెను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఏడున్నర సంవత్సరం నుండి గ్రామానికి సేవ చేస్తూ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి రైతుతో మమేకమై ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను రైతులకు వివరించడం, సాగుకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే పొలం దగ్గరకు వెళ్లి సమస్యలు తీర్చేదని మా గ్రామానికి ఎంతో సేవ చేసిందని గ్రామ రైతులు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడున్నర సంవత్సరంలో నాకు ఎలాంటి రైతులు ఇబ్బంది కలిగించలేదని అందరు సహకరించాలని, అదేవిధంగా ఇటీవల గ్రామానికి బదిలీపై వచ్చిన ఏ ఈ ఓ భరత్ సింహా ను కూడా అదేవిధంగా ఆదరించాలని ఆమె ఈ సందర్భంగా రైతులను కోరారు. ఇటీవల ఏఈఓగా బాధ్యతలు చేపట్టిన భరత్ సింహ మాట్లాడుతూ రైతులకు నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఏ సమస్య వచ్చినా తమ దృష్టి తెస్తే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ



కార్యక్రమంలో వడ్డేపల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ ప్యాట్ల లక్ష్మారెడ్డి, బోరవెల్లి మహేశ్వర్ రెడ్డి, గార్లపాటి గజేంద్ర రెడ్డి, సల్కాపురం దామోదర్ రెడ్డి, పుల్లారెడ్డి, విశ్వనాథ రెడ్డి, కమతం సత్యరెడ్డి, సా రెడ్డి శ్రీధర్ రెడ్డి, లక్కసాని అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి ఆగస్ట్ 25(జనంసాక్షి)**

కల్వకుర్తి మండలంలోని తర్నికల్ తండా గ్రామ పంచాయితీకి చెందిన ఆంబోతు రాజు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మృతుడి భార్య లలిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించారు. నాయక్ కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్య నాయక్, తాజా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్,శేఖర్, రవి నాయక్,బాను నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్ ,మోహన్ నాయక్, హనుమంతు నాయక్, పత్యానాయక్, హనుమా నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ముఖ్య నాయకుల తో కలిసి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ వీక్షిస్తున్న దృశ్యం

మహబూబ్ నగర్ ఆగస్టు 25 (జనం సాక్షి)

# 1989- 90 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మహబూబ్ నగర్ ఆగస్టు 25 (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో 1989 – 90 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న అప్పటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగింది. ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశం ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు ఎంఏ బాసిత్ ఆధ్వర్యంలో 34 సంవత్సరాల అనంతరం జరుపుకున్నారు. 1989 –1990, సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశంలో నాటి బోధన సిబ్బంది కృష్ణయ్య, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, సిద్ధన్న, రాఘవేంద్ర చారి, సువర్ణ, లత, భానుమూర్తి, పి ఈ టి హమీద్ లను విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆరోజు పాటలు బోధించిన పలువురు గురువులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఎత్తు ఎదిగిన మాతృభాషను, మాతృ సంస్థ అయిన పాఠశాలను మర్చిపోరాదని అన్నారు . అలాగే 1989 సంవత్సరం చెందిన పదవ తరగతి



విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులను గుర్తుపెట్టుకుని విద్యార్థులు సన్మానం చేయడం తమకు ఎతో ఆనందంగా ఉందన్నారు . ఇక్కడ చదువుకున్న విద్యార్థులు వివిధ హోదాలో, వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థాయిలో స్థిర పడడం చాలా సంతోషాన్నిస్తోదన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఈ సమ్మేళన కార్యక్రమానికి హాజరై పాత జ్ఞాపకాలను మరొకసారి గుర్తు చేసుకొని ఆనందపడ్డారు. భవిష్యత్తులో ఇలాగే మళ్లీ మళ్లీ కలుసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ పదవ తరగతి బ్యాచ్ కు చెందిన జి. చంద్రమోహన్ ముందుకు వచ్చి అందరిని ఒకే వేదిక వై కలిపేందుకు ఎంతో కృషి చేశారని, వారికి ప్రత్యేకంగా అందరూ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఒకరిని ఒకరు పరిచయ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి 150 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. దేశా విదేశాల నుండి ఈ కార్యక్రమానికి హాజరై వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సన్మానం చేసి ఎంతో ఆనందపడ్డారు. వాళ్ళందరూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలని పాఠశాలకు ఫర్నిచర్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని చంద్రమోహన్, సునీల్, దతేందర్, రాఘవాచారి, జ్యోతి, రాధా, రాణి, గీతారెడ్డి, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాషిత్ ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వహించారు.

# పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేయాలి




**మఖ్తల్ ఆగస్టు 25 (జనంసాక్షి)**

ముడుమల్ దళితుల పెళ్లిని అడ్డుకొని అవమానపరిచిన పూజారి చక్రపాణి ని వెంటనే అరెస్టు చేసి, ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్, ఏఐపికెఎస్, ఐఎఫ్టియు, పిడిఎస్యు, పివైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ముడుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలో పూజారిగా పనిచేస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన చక్రపాణి అనే వ్యక్తి ఈ నెల 18 వ తేదీన ముడుమల్ గ్రామంలోని దళిత యువజంట ఓబులేష్ మరియు అంబిక వివాహాన్ని, ముడుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠం లోపల జరగనివ్వకుండా మఠం బయటే చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ దళిత యువజంటను అవమాన పరచడం జరిగిందన్నారు. స్వయానా అతను ఒక ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అగ్రకులా అహంకారంతో పూజారి చక్రపాణి ఆ దళిత యువజంట పెళ్లిని గుడిలో జరగనివ్వకుండా పైగా ఇలా ఆదేశించమని మఠం పీఠాధిపతులు తనతో చెప్పారని అబద్ధాలు చెప్పడం జరిగిందని ఇలాంటి వ్యక్తిని ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగించడానికి వీలులేదని వెంటనే అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించి అతడి ఉద్యోగాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కృష్ణ మండల కేంద్రంలో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ నాయకులు యస్ కిరణ్, ఏ ఐ పి కె ఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎ జీ ఘట్టో, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ , జిల్లా కార్యదర్శి అజయ్, పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

# క్రిష్ణాష్టమి వేడుకలకు సర్వం సిద్ధం

**మక్తల్ ఆగస్టు 25 (జనంసాక్షి)**



శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలకు మక్తల్ పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయం లో సర్వం సిద్ధం చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా సోమ మంగళవారం రెండు రోజుల్లో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ పునర్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. ప్రస్తుతం వేణుగోపాలస్వామి ఆలయం పునర్నిర్మానంలో ఉన్నందున... మూలవిరాట్ విగ్రహాన్ని ప్రస్తుతం ఉంచిన స్థలంలోనే పూజలు చేసి వేడుకలు చేపట్టనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం కృష్ణా నది నుంచి జల్ది బిందె నీళ్లు తీసుకు వచ్చే కార్యక్రమం ఉంటుందని.. పట్టణ శివారు పంప్ హౌస్ వద్ద నుంచి ఊరేగింపుగా ఆలయం వరకు భజనలు చేస్తూ పెద్ద ఎత్తున తరలి వస్తారని తెలిపారు. సోమవారం రాత్రి 11 గంటల 51 నిమిషములకు శ్రీకృష్ణుడి జనన సమయం ఉందని.. సరిగ్గా అదే సమయంలో ఆలయంలో డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇక మంగళవారం సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవ , అనంతరం పాల ఉట్ల కార్యక్రమం ఘనంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున కృష్ణాష్టమి వేడుకలకు హాజరై.. విజయవంతం చేయాలని కోరారు. ఇటు ఆలయ పునర్ నిర్మాణానికి యాదవ నగర్ కు చెందిన నాగుల అంజయ్య 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో మృతి చెందిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ డీకే అరుణ

**మహబూబ్ నగర్ ఆగస్టు 25 (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కొత్త గంజి లో గుండె పోటు తో బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు మృతి చెందారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాసులు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు యాదయ్య, హరికృష్ణ, సంపత్, విజయ్, శంకర్, శ్రీకాంత్, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీపీ మండల్ జయంతి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లా కేంద్రంలో బీసీ వర్గాల ఆరాధ్య దైవం బిందెశ్వరి ప్రసాద్ మండల్ జయంతి కార్యక్రమం, ఆదివారం నారాయణపేటలో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ మాట్లాడుతూ బీసీ వర్గాల అభివృద్ధి కోసం నియమించిన బీసీ కమిషన్ చైర్మన్గా వ్యవహరించి బీసీల అభివృద్ధి కోసం 40 సూచనలను బిసి కమిషన్ ఆనాటి ప్రభుత్వానికి అందించగా అందులో ఒకటి మాత్రమే విపి సింగ్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని ఆయన అన్నారు. మిగిలిన కమిషన్ సూచనలను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయలేదని మరియు వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా కులగనన బీసీలకు రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న అంశం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు అవి నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కో కన్వీనర్ మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ సీనియర్ నాయకులు బాలప్ప యాదవ్ చిన్నయ్ యాదవ్ ఊసన్న యాదవ్ రమేష్ యాదవ్ మొగులప్ప యాదవ్ తిప్పన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నిజాంపేట్, ఆగస్టు 25(జనంసాక్షి)**

నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ అంజి రెడ్డి రి మనమరాలు నామకరణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అంజయ్య సాగర్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, నాయకులు నారాయణరెడ్డి, సాయి గోంద తదితరులు ఉన్నారు.

# పురం మహేష్ మరిన్ని పదవులు చేపట్టాలి

**తూప్రాన్ ఆగస్టు 25(జనం సాక్షి):**



మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురం మహేష్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దేవుని దేవుని కోరుతున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేఖల శేఖర్ గౌడ్ తెలిపారు. పురం మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాళ్లాకల్ శివారులోని ఓ ఫామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో మండలంలోని ఆయా గ్రామాల నుంచి తరలి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, కనిగిరి రవి కుమార్, మాజీ సర్పంచులు నాగభూషణం, చంద్రశేఖర్, ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, రేణు కుమార్, సాదు సత్యనారాయణ ముదిరాజ్, నూకల వెంకటేష్ యాదవ్, దుర్గేష్ యాదవ్, బంటు మోతిరం, బంటు శ్రీశైలం, రవీందర్ రెడ్డి, దాసరి నరేష్ ముదిరాజ్, కత్తుల వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు మునావర్, దండు రమేష్, ఎస్.కె ఇర్ఫాన్, అన్వర్, సాయికుమార్, రాజు, ప్రేమ్ కుమార్,బంటు బాలరాజ్, కొమ్మురాజు, సుధాకర్ అమరేందర్,ఎర్రోళ్ల సాయి, రఘురాం రెడ్డి, బాలేష్ యాదవ్ జాకీర్,మహేష్ యాదవ్, పీయూష్ పటేల్, సోయల్ లతోపాటు పలువురు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాల కవిత పోటీల్లో దేవులపల్లి రమేశ్‌కు తృతీయ బహుమతి

**సిద్దిపేట టౌన్ ఆగస్ట్ 25 (జనం సాక్షి)**



సిద్దిపేట జిల్లా నంగునూర్, మండల కేంద్రనికి చెందిన ఎంజేపీ గురుకుల పాఠశాల, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు,దేవులపల్లి రమేశ్, విశ్వంభరా సాహిత్య సంస్థ, స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని అంతర్జాల కవిత పోటీల్లో వివిధ జిల్లాల నుండి కవులు రచయితలు పాల్గొనగా దేవులపల్లి రమేశ్ రాసిన కవిత తృతీయ బహుమతిని గెలుపొందిందని విశ్వంభరా సాహిత్య సంస్థ, వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల మురళి తెలిపారు. రచయిత దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ.. మన తెలుగు భాష గొప్పతనం, మన భాషను మనం కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ(ఎం)నాయకులు

**చేర్యాల ఆగస్టు 25 (జనంసాక్షి):**

చేర్యాల మండలం ము స్త్యాల శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్ తల్లి మంకాలమ్మ (60) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న నాయకులు ఆదివారం పార్థివ దేహానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, దర్శనం రమేష్, మల్కని ఎల్లయ్య, ఎండి ఎజాస్, కొంగరి కృష్ణమూర్తి, యాడారం బ్రహ్మయ్య, బొప్పనపల్లి ఎల్లయ్య ఉన్నారు.





## మాల మహానాడు నూతన మండల అధ్యక్షుడు బొల్లం రాజేష్

**దౌల్తాబాద్ ఆగస్టు 25(జనం సాక్షి)**

మాలల సంక్షేమానికి జాతీయ మాల మహానాడు సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పొలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. దౌల్తాబాద్ మండల జాతీయ మాల మహానాడు నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మాల మహానాడు మండల అధ్యక్షుడిగా బొల్లం రాజేష్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులుగా సంభాగ రాజేందర్, మద్దెల శ్రీకాంత్, బండ్ల నరేష్, బైండ్ల స్వామి, ఉప కోశాధికారిగా బీమా రాజు, కార్యవర్గ సభ్యులుగా గొల్లపల్లి శ్రీకాంత్, బండారు దేవేందర్ మద్దెల బిక్షపతి, సోషల్ మీడియా సభ్యులుగా సుధాకర్, పవన్ నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాకము శ్రీరాములు మాట్లాడుతూ. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీ వర్గీకరణతో ఎస్సీ ,ఎస్సీ ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎస్సీ, ఎస్సీ ఉపకులాల సంఘాలు మేల్కొని వర్గీకరణ వ్యతిరేకం పోరాటం కోసం కలిసి రావాలని కోరారు. మందకృష్ణ మాదిగ మాలలను మనువాదులతో పోల్చడం సరైనది కాదని మందకృష్ణ మాదిగ వాక్యాలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు బొల్లం రాజేష్. మండలంలో మాల మహానాడు సంఘం బలోపేతం కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులపై సిబ్బందికి సరైన అవగాహన ఉండాలి

**సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**

**సిద్ధిపేట బ్యూరో ఆగష్టు 25 (జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ పై సిబ్బంది ఐదు రోజులు శిక్షణ పూర్తి చేసారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్, ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా చూపించాలి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఎలా వాహనాలు పంపించాలి అనే



అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ పెరేడ్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ ట్రాఫిక్ జామ్ అయిన వెంటనే కమ్యూనికేషన్ సెట్ ద్వారా ట్రాఫిక్ విధుల్లో ఉండే సిబ్బందికి మరియు అధికారులకు తెలియపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు వాహనదారులు కూడా సహకరించాలని సూచించారు.

# ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ మంచి మనసున్న వ్యక్తి

### రాష్ట్ర వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్

**వీపనగండ్ల ఆగష్టు 25 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి పార్టీ గ్రామంలో గత గత వారం మీసాల సరోజమ్మ అనారోగ్యం పాలై మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర వికలాంగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్ మరియు ఇంద్రకంటి శేఖర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం సరోజమ్మ భర్త రాములు కు అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంద్రకంటి వెంకటేష్ పేదవారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి, ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం అందించాలనే గొప్ప లక్ష్యంతో నెలకొల్పిన ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ఇంద్రకంటి వెంకటేష్ ఆలోచనలు పేద మధ్యతరగతి వారి అభివృద్ధి గురించి ఆలోచిస్తూనే ఉంటారని వారికి



సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల కురుమయ్య, వడ్డే నాగరాజు, మీసాల రమేష్, జానకి రాములు, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటే ఎంతో ముఖ్యం

**మక్తల్ ఆగస్టు 25 (జనంసాక్షి)**

మక్తల్ డ్రిగన్ షోటో ఖాన్ కరాటే-డు-స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థిని విద్యార్థులకు వారి ప్రతిభ పట్ల గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించారు. 100 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కరాటే వ్యవస్థాపకులు సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, కో ఆప్షన్ నెంబర్ శంషుద్దీన్ లు మాట్లాడుతూ నేడు కరాటే విద్యార్థిని విద్యార్థులకు గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించడం వారి ప్రతిభ పట్ల వాళ్లకు తగిన బెల్టులను అందజేయడం జరిగిందని తెలిపారు.



విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వలన మానసిక ఉల్లాసం తో పాటు చదువులో కూడా రాణిస్తారని అన్నారు. రాబోవు రోజులలో కరాటే ఎంతో ప్రసిద్ధి చెందుతుందన్నారు. కరాటే కూడా ఒలంపిక్ లో ఉండడం మన అదృష్టం అన్నారు. చిన్నారులు కూడా చదువుతోపాటు కరాటేలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని సమాజంలో పేరు ప్రఖ్యాతలు పొందుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలాం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, కరాటే వైస్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎం.డి. సలీం, నారాయణపేట కరాటే మాస్టర్ అశోక్ కుమార్, అనిల్, మక్తల్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ

**మఖ్తల్ ఆగస్టు 25 (జనంసాక్షి)**

మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 26 వ తేదీన మక్తల్ పట్టణ కేంద్రంలోని దండు క్రాస్ దగ్గర మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పున: ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని బి.ఆర్.ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ %ణ౧%. అరుణమ్మ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డా" చిట్టెం పర్ణికరెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. కావున మక్తల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు, చిట్టెం నర్సిరెడ్డి అభిమానులు, మరియు చిట్టెం కుటుంబ సభ్యులు పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొగులప్ప, కౌన్సిలర్ ఇర్ఫాన అన్వర్, వన్నెకారి రాజు, మనన్, ఈశ్వర్ యాదవ్, సాగర్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.





## కనుల పండుగగా కృష్ణాష్టమి

**మక్తల్ ఆగస్టు 24 (జనంసాక్షి)**

మక్తల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అలరించారు అనంతరం చిన్నారులతో ఉట్లు కొట్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసినందుకు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణం వందే జగద్గురుం..!

## పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



సంగారెడ్డి ఆగస్టు 25(జనం సాక్షి)


ధర్మ సంస్థాపన, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం కృష్ణభగవానుడు అష్టమ గర్భంలో అష్ట మినాడు జన్మించిన సందర్భాన్ని పురస్కరించుకొని అష్టమి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. శ్రీకృష్ణ దు అర్ధరాత్రి వేళ అష్టమినాడు జన్మించారు. శైవులు అష్ట మి తిథి, వైష్ణవులు శ్రీకృష్ణభగవానుడు జన్మించిన నక్షత్రం రోహిణి నక్షత్రాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. ఈ కారణంగా కృష్ణభగవానుడి జన్మదిన వేడుకలు రెండురోజులు జరుగుతాయి. ఈ నేపథ్యంలో కృష్ణజన్మాష్టమి వేడుకలు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుదేరా ఎస్వీఆర్ పాఠశాల తాటిపల్లి యునైటెడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణతో పాఠశాలకు చేరుకొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల వేషాధారణ చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ స్వామికి రుద్రాభిషేకం..!



న్యాల్ కల్, ఆగస్టు 25, (జనం సాక్షి)

యావత్ హిందూ సమాజం ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం పర్వదినం శుభ సందర్భంగా మండలంలోని టేకూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేకంగా రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో స్థానిక భక్తులు మల్లికార్జున స్వామికి పలువురు దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా రుద్రాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆదివారం గ్రామానికి చెందిన పలువురు దంపతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పురోహితులు గురు స్వామి, మల్లికార్జున స్వామి, సంగయ్య స్వామిలు వేద మంత్రోచ్చరణలతో రుద్రాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అభిషేకాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తుడు మఠం నాగేంద్ర స్వామి భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. శ్రావణమాసంలో 30 రోజులపాటు దంపతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేపడతారు.



## తూప్రాన్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్‌గా మార్పు

తూప్రాన్ ఆగస్టు 25(జనం సాక్షి):

తూప్రాన్ హల్దీ వాగు నుండి పెద్ద చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరు చేయించిన జననాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు గద్దర్ మంజూరు చేయించినందున అట్టి పథకానికి గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ గా నామకరణం చేయాలని మున్సిపల్ సమావేశంలో తీర్మానించినట్లు చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలిపారు మున్సిపల్ సమావేశంలో హల్ది వాగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు లిఫ్ట్ ఇరిగేషన్గా నామకరణం చేయాలని, పట్టణంలోని 4వ వార్డు నందు గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని, అల్లాపూర్ మరియు బ్రహ్మనపల్లి యందు జాతీయ జెండా లను ఏర్పాటు చేయాలని ఆస్తి పన్ను లను తగ్గించడానికి ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని తీర్మానం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ ఖాజా మొఇజుద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు

## తాళం వేసిన ఇంట్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు

తూప్రాన్ ఆగస్టు 25 (జనం సాక్షి):


తాళం వేసిన ఇంట్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తోపురా డిఎస్పి వెంకట్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ పట్టణం లో వాహనాలు తనికి చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అనుమానాస్పదంగా పట్టుకొని విచారించినట్లు ఆయన వివరించారు హవేలీ ఘనపూర్ మండలం ముత్తపల్లి గ్రామానికి చెందిన గోకం విష్ణువర్ధన్ రెడ్డి హవేలి ఘనపూర్ మండలం చలిపేట్ గ్రామానికి చెందిన మరాఠీ ప్రశాంత్ రెడ్డి లను పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. వారిద్దరిని పట్టుకొని విచారించగా వారిద్దరూ తూప్రాన్ మండలం లోని నాగుపల్లి గ్రామంలో చేసిన దొంగతనం, మనోహరాబాద్ మండలం లోని జీడిపల్లి గ్రమం లో చేసిన దొంగతనం, మేడ్చల్



పోలీస్ స్టేషన్ పరిధిలో 3 దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారని చెప్పారు వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించే ఇనుప రాడ్, యాక్టివా స్కూటర్ 20వేల నగదు సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు 43 తులాల వెండి వస్తువుల ను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో తూప్రాన్ సిఐ కృష్ణ ఎస్ఐ శివానందలు పాల్గొన్నారు.

## మర్పడగ క్షేత్రంలో జిల్లా సబ్ జడ్జ్ ప్రత్యేక పూజలు

కొండపాక, ఆగస్టు,25(జనం సాక్షి):



మండలంలోని మర్పడగ గ్రామ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సబ్ జడ్జ్ అర్జున్ కుటుంబ సమేతంగా ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో అభిషేకంలో స్వయంగా పాల్గొన్నారు. అనంతరం విజయదుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ సబ్ జడ్జ్ ను శేష వస్త్రాలతో సత్కరించారు.



## డాక్టరేట్ అవార్డు అందుకున్న వెంకటేశ్వర స్వామి

హుస్నాబాద్,ఆగస్ట్ 25,(జనంసాక్షి):

హుస్నాబాద్‌కు చెందిన వరయోగుల వెంకటేశ్వర స్వామికి వాస్తు జ్యోతిష్య ఆయుర్వేద రంగంలో స్వయంకృషితో ఎదిగి,ఎంతోమందికి సేవలు అందించినందుకు రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డుతో పాటు డాక్టరేటు అందుకున్నారు. వాస్తు జ్యోతిష్య ఆయుర్వేద రంగంలో స్వయంకృషితో ఎదిగి ఎంతోమందికి సేవలు అందించినందుకు అవార్డులు పొందడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సాహితీ సేవా ట్రస్ట్ కి వెంకటేశ్వర స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

కొల్చారం (జనం సాక్షి)



కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి శివారులో ఏడుపాయల వెళ్లే రహదారిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. ఏడుపాయల వెళ్లే రహదారిలోని మొదటి బ్రిడ్జి దగ్గర గల నర్ర స్వరూప పవన్ కుమార్ ఫామ్ హౌస్ ముందర నిన్న సాయంత్రం నుండి అక్కడే పడి ఉన్న ఒక వ్యక్తిని గమనించిన స్థానికులు ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా వ్యక్తి మృతి చెంది ఉన్నారు. మృతుడిని ఎవరు గుర్తించకపోవడంతో మెదక్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు ఎవరైనా మృతుడుని గుర్తిస్తే కొల్చారం పోలీసులకు గాని, మెదక్ రూరల్ సీఐ, మెదక్ డీఎస్పి లకు సమాచారం అందించాలని సూచించారు



## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం

మెదక్ బ్యూరో, ఆగస్టు 25 ( జనం సాక్షి):

మెదక్ పట్టణంలోని న్యూ మార్కెట్లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి ఆదివారం 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ ఆధ్వర్యంలో చిరు కూరగాయల వ్యాపారస్తులు పాలాభిషేకం నిర్వహించారు. మెదక్ మున్సిపాలిటీ వాళ్లు తై బజార్ బహిరంగ వేలం చేస్తామని ప్రకటించగా మెదక్ మున్సిపల్ 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ తైబజార్ కాంట్రాక్టర్, సిబ్బంది కూరగాయలు అమ్మే మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తూ రుసుము వసూలు చేస్తారని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తెచ్చారు. దాంతో ఈనెల 22వ తేదీన జరగాల్సిన వేలం పాట రద్దు చేయించారు. ఈనెల 22వ తేదిన నిర్వహించే వేలం పాటను రద్దు చేయించి నందుకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు 29వ వార్డు రుక్మిణి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు రోడ్లమీద కూర్చొని కూరగాయలు అమ్మే రైతులకు, చిరు వ్యాపారస్తులకు ఎంతో మేలు చేకూర్తుంది అన్నారు.

# సామాన్య ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుకు టోల్ బాదుడు

**చేర్యాల ఆగస్టు 25, (జనంసాక్షి) :**
సామాన్య ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సులకు సైతం టోల్ గేట్ బాదుడు తప్పడం లేదు. సిద్దిపేట జిల్లా దుద్దేడ క్రాసింగ్ ఆవరణలో ఉన్న హెచ్.కే.ఆర్ టోల్ గేట్ కు హైదరాబాద్, సిద్దిపేట, జనగామ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, మంచిర్యాల ఇతర జిల్లాలకు వెళ్లాలంటే ఈ టోల్ గేట్ మీదుగా ప్రయాణం చేయాల్సిందే.. నిత్యం ఆర్టీసీ బస్సుల్లో రోజుకు వందలాదిమంది ప్రయాణం చేస్తుంటారు. టికెట్ చార్జీల్లో చేర్చిన టోల్ ఫీజును టికెట్ పై పల్లె వెలుగు అయితే రూ.10 వసూలు చేస్తుంది. ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ, బస్సుల్లోనైతే రూ. 20 వరకు పెరగడంతో ఒక్కో ప్రయాణికునిపై 10 నుంచి 20 వరకు అదనపు భారం మోపుతుందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. వారిపై ఎలాంటి భారం పడే అవకాశం లేదు. ఇప్పుడు ఆ భారాన్ని పురుషులు మాత్రమే భరించాల్సి ఉంటుంది. టోల్ చార్జీలు జనం నుంచే వసూలు చేయడంతో ఆర్టీసీ ప్రయాణికులపై టోల్ బాదుడుతో అదనపు భారం పడుతుందని నిపుణులు అంటున్నారు. ప్రజలు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ– హెచ్.కే.ఆర్ సంస్థలు చర్చలు జరిపి సామాన్య ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుకు టోల్ ఛార్జి ఎత్తివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ..!

ముందుగా అండర్ 17 బాయ్స్ కబడ్డీ ని టాస్ వేసి ప్రారంభించారు. అండర్ 17 బాయ్స్‌లో మొదటి విజేతగా మొగుడంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పఠశాల నిలువగా, రెండవ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధనశ్రీ నిలిచింది. అండర్ 17 విద్యార్థినుల కబడ్డీ పోటీలలో టిటిడబ్ల్యూఆర్ఎస్ విజేతగా నిలిచింది. రెండవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధనశ్రీ నిలిచింది. అండర్ 14 బాలికల కబ్బడి విజేతగా టిటిడబ్యూఆర్ఎస్ నిలిచింది.రెండవ స్థానంలో ధనశ్రీ నిలిచింది. అండర్ 17 ఖోఖో బాయ్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ విజేతగా నిలిచారు, రెండవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధనశ్రీ నిలిచింది. ఖోఖో అండర్ 14 బాయ్స్ లో విజేతగా జిల్లా పరిషత్ విజేతగా నిలిచారు. సెకండ్ ప్లేస్ జిల్లా పరిషత్ హై స్కూల్ ధనశ్రీ నిలిచింది. వాలీబాల్ అండర్ 14 బాయ్స్ విజేతగా జిల్లా పరిషత్ హై స్కూల్ ధనశ్రీ విజేతగా నిలిచారు, రెండవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుడాంపల్లి విజేతగా నిలిచారు. వాలీబాల్ అండర్ 17 బాలికల లో విజేతగా టిటిడబ్ల్యూఆర్ ఎస్ నిలిచింది, రెండవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధనశ్రీ విజేతగా నిలిచారు.విజేతలకు ముఖ్యఅధితులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ధనశ్రీ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమేష్ కుమార్, మండల నోడల్ అధికారి జాఫర్ అలీ, మొగుడంపల్లి ప్రధానోపాధ్యాయులు ఎమ్ వెంకటేశం, అసద్ గంజ్ ప్రధానోపాధ్యాయులు తుల్జాబాయి, మోహన్, మాజీ సర్పంచ్ హెచ్ రాజు, ప్రతాప్ కులకర్ణి, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## అచ్చంపేటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

కులదేవతకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్లి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బంజార సభ్యులందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి ఆడి పాడారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాజీ జెడ్పిటిసి మంత్రియా నాయక్ బంజారా పెద్దలు పాల్గొన్నారు

## గ్రంథాలయావరణంలో మొక్కలు నాటిన లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్

**జోగిపేట, ఆగస్టు 25(జనం సాక్షి)**
జోగిపేట గ్రంథాల యవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ వంపాటి జన్మదిన సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్ రవీందర్ గౌడ్ మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఆకుల రాంబాబు ,జోన్ చైర్మన్ తోట్ల రామకృష్ణ ,జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి గడ్డమీది సంతోష్, సభ్యులు పిరగారి సంతోష్, ఎం రాజు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యేచే ఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా

### బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు సంతోష్ రావు

**కొల్చారం (జనం సాక్షి)**
కొల్చారం మండలంలో సోమవారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పర్యటిస్తున్నారని బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు సంతోష్ రావు తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వాకిటి విరుద్ధ లక్ష్మారెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. స్థానిక బాబా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, తాజా మాజీ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# భజరే నందగోపాల హరే..!

### కృష్ణయ్య ఇంటికి వచ్చినట్టుగా ఆనందపడిపోతారు

గోకులాష్టమి అంటే ఉట్టి కొట్టడం సంప్రదాయంగా వస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొంటారు. పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పిల్లలకు పోటీలు నిర్వహిస్తారు. బాగా అలంకరించుకుని వచ్చిన వారికి బహుమతులు అందజేస్తారు. కృష్ణుడు పుట్టిన రోజును గోకులాష్టమి అని, శ్రీకృష్ణ జన్మాష్టమి అని పిలుస్తారు. శ్రావణమాసంలో పౌర్ణమి తరువాత ఎనిమిదో రోజున(అష్టమి) ఈ పండగ జరుపుకుంటారు. కృష్ణుడు యాదవ వంశంలో దేవకీ వసుదేవులకు జన్మించాడు. కుటుంబసభ్యులు, స్నేహితులు అందరూ కలిసి ఉత్సాహంగా జరుపుకొనే పండగ ఇది. ఈ పండగ రోజున ఇంటి ముందు వాకిట్లో కృష్ణుని అడుగులు(పాద ముద్రలు) వేసి నల్లనయ్యను ఇంట్లోకి ఆహ్వానిస్తారు. పిల్లలను రాధగా అలంకరించుకుంటారు. అమ్మాయికి కృష్ణుడి వేషం వేసి మురిసిపోతారు. పిల్లలు ఆ అలంకరణలో ఇంట్లో తిరుగుతూ ఉంటే ఆ చిన్ని కృష్ణుడే ఇంట్లో తిరుగుతున్నట్లు తల్లిదండ్రులు ఆనంద పడిపోతారు.

### జిల్లాలో కృష్ణాష్టమి సంబరాలు

జిల్లావ్యాప్తంగా వివిధ పట్టణాలలో మండల కేంద్రాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యంగాజిల్లా కేంద్రమైన సంగారెడ్డి, పటాన్చెరు, రామచంద్రపురం, సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట్, నారాయణఖేడ్ తదితర పట్టణాలలో పలు యువజన సంఘాలు, కళాశాలలు, పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. సోమవారం వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో అలంకరించుకున్న చిన్నారులు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొంటారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు కృష్ణాష్టమి వేడుకలు పాల్గొంటారు.

# అంత్యక్రియలకు కౌన్సిలర్ నాగరాజ్ ఆర్థిక సాయం

**జోగిపేట, ఆగస్టు25( జనంసాక్షి):**
జోగిపేట మున్సిపల్ పట్టణంలోని పట్టణానికి చెందిన ఉల్వల నాగేష్ ఇటీవలనే అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సతీమణి కూడా ఉల్వల పద్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ కొరబోయిన నాగరాజ్ (నాని) 12 వార్డులో ఉన్న మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలకు తన వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు కౌన్సిలర్ నాని రూ.5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. తల్లిదండ్రులను ఇద్దరినీ కోల్పోయిన కుటుంబానికి కౌన్సిలర్ భరోసా కల్పించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రుల మృతితో అనాధలైన పిల్లల కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహాతో మాట్లాడి పిల్లలను అన్ని రకాలుగా ఆదుకుంటామని బంధువులకు భరోసా ఇచ్చి వాళ్ళను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఉలువల సత్తయ్య, భూమయ్య ,రాజు, పరుశురాం, పాపయ్య,యాదయ్య, డిన్నూ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఎస్ఈగా శ్రీనాథ్ బాధ్యతలు

**సంగారెడ్డి, ఆగస్టు 25, (జనం సాక్షి ):**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో 327 కంపెనీ జిల్లా సెక్రెటరీ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఎస్ఈగా శ్రీనాథ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించి ఎస్ఈ మాధవరెడ్డి సరూర్ నగర్ సర్కిల్ కు బదిలీపై వెళ్లారు. వీరికి విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరప్ప, గోవింద్ రావు, వీరయ్య, వెంకటేశం, శ్రీకర్ రెడ్డి, కొండన్న, శ్రీశైలం, శ్రీనివాసరావు, భగీరథ ,రాజేష్, రాఘవేంద్ర తోపాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**కంగ్టి ఆగస్టు 25( జనం సాక్షి)**
నిజాంపేట్ జాతీయ రహదారికిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కంగ్టి మండల కేంద్రంలోని (భీమ్రా) గ్రామానికి చెందిన వ్యక్తి సునీల్ తన దివ్య చక్రం వాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించుకునే తరుణంలో బైకు అదుపుతప్పడంతో ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. స్థానికులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.